**జోహన్నెస్‌బర్గ్‌లో జరిగిన G20 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న ప్రధానమంత్రి**

నవంబర్ 22, 2025

జోహన్నెస్‌బర్గ్‌లో దక్షిణాఫ్రికా అధ్యక్షుడు గౌరవనీయులు శ్రీ సిరిల్ రామఫోసా ఆతిథ్యం ఇచ్చిన G20 నాయకుల శిఖరాగ్ర సమావేశంలో ప్రధాన మంత్రి ఈ రోజు పాల్గొన్నారు. G20 శిఖరాగ్ర సమావేశాలలో ప్రధాన మంత్రి పాల్గొనడం ఇది 12వ సారి. శిఖరాగ్ర సదస్సు ప్రారంభ దినోత్సవం యొక్క రెండు సెషన్లలో ప్రధాన మంత్రి ప్రసంగించారు. స్నేహపూర్వకమైన అతిథి మర్యాదలు మరియు శిఖరాగ్ర సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు అధ్యక్షుడు రామఫోసాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

2. "సమగ్రమైన, సుస్థిరమైన ఆర్థిక వృద్ధి" అనే అంశంపై ప్రారంభ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ నిపుణులు వలస, పర్యాటకం, ఆహార భద్రత, AI, డిజిటల్ ఎకానమీ, ఆవిష్కరణ మరియు మహిళా సాధికారత రంగాలలో దక్షిణ ఆఫ్రికా అధ్యక్షతలో ఈ సమూహం చేసిన కృషిని ప్రధాన మంత్రి ప్రశంసించారు. న్యూఢిల్లీలో నిర్వహించబడిన శిఖరాగ్ర సదస్సులో తీసుకున్న కొన్ని చారిత్రాత్మక నిర్ణయాలు ముందుకు అమలు చేయబడ్డాయి అని ఆయన పేర్కొన్నారు. మొదటిసారిగా G20 శిఖరాగ్ర సమావేశం ఆఫ్రికాలో నిర్వహించబడుతున్న ఈ ముఖ్యమైన తరుణంలో వృద్ధిలో అసమానతలను మరియు ప్రకృతి దుర్వినియోగాన్ని పరిష్కరించే విధంగా అభివృద్ధికి సంబంధించి కొత్త పరామితులను పునర్ నిర్వచించవలసిన సమయం వచ్చింది అని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. దీని కోసం భారతదేశపు నాగరిక విలువల ఆధారంగా ఉన్న "సమగ్ర మానవతావాదం" అనే ఆలోచన మార్గం చూపుతుంది అని ఆయన పేర్కొన్నారు. సమగ్ర మానవతావాదం అనేది మానవులు, సమాజం మరియు ప్రకృతిని విడివిడిగా కాకుండా అవిభాజ్యమైనవిగా పరిగణిస్తుంది అని మరియు ఈ విధంగా అభివృద్ధి మరియు భూగ్రహం మధ్య సమతుల్యత సాధించవచ్చు అని ప్రధాని వివరించారు.

3. అందరి వృద్ధి, అభివృద్ధి మరియు శ్రేయస్సు కోసం భారతదేశం యొక్క విధానాన్ని వివరిస్తూ, ప్రధాన మంత్రి G20 కోసం ఆరు ఆలోచనలను ప్రతిపాదించారు. అవి:

* G20 గ్లోబల్ సాంప్రదాయక నాలెడ్జ్ రిపోజిటరీని సృష్టించడం: ఇది భవిష్యత్తు తరాల ప్రయోజనం కోసం మానవుల యొక్క సామూహిక జ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తుంది.

* G20 ఆఫ్రికా స్కిల్స్ మల్టీప్లయర్ ఏర్పాటు: ఈ కార్యక్రమం ఆఫ్రికా యువత నైపుణ్యాభివృద్ధి కోసం ఒక మిలియన్ సర్టిఫైడ్ ట్రైనర్ల పూల్‌ను సృష్టించడం లక్ష్యంగా కలిగి ఉంటుంది. ఇది స్థానికంగా సామర్థ్యాలను సృష్టిస్తుంది మరియు ఆఫ్రికా ఖండంలో దీర్ఘకాలిక అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది

* G20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ బృందం ఏర్పాటు: G20 దేశాలలో ప్రతి ఒక్క దేశం నుండి ఆరోగ్య సంరక్షణ నిపుణులను ఇది కలిగి ఉంటుంది మరియు ప్రపంచంలోని ఎక్కడైనా ఆరోగ్య సవాళ్లను ఎదుర్కోవడానికి దీనిని ఉపయోగించవచ్చు.

* G20 ఓపెన్ శాటిలైట్ డేటా భాగస్వామ్యం ఏర్పాటు: ఈ ప్రోగ్రామ్ ద్వారా G-20 స్పేస్ ఏజెన్సీల శాటిలైట్ ద్వారా సేకరించబడిన సమాచారం  వ్యవసాయం, మత్స్య, విపత్తు నిర్వహణ కోసం అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందుబాటులో ఉంచబడుతుంది.

* G20 క్రిటికల్ మినరల్స్ సర్క్యులరిటీ ఇనిషియేటివ్ ఏర్పాటు: ఈ కార్యక్రమం రీసైక్లింగ్, అర్బన్ మైనింగ్, సెకండ్-లైఫ్ బ్యాటరీ ప్రాజెక్టులు మరియు వివిధ రకాల ఆవిష్కరణను ప్రోత్సహిస్తుంది మరియు సప్లై చైన్ సెక్యూరిటీని బలోపేతం చేయడానికి మరియు అభివృద్ధి కోసం పర్యావరణ హిత మార్గాలను సృష్టించడానికి సహాయపడుతుంది.

* మాదకద్రవ్యాలు-ఉగ్రవాద సంబంధాలను ఎదుర్కోవడం కోసం G20 చొరవ: ఇది డ్రగ్ ట్రాఫికింగ్ సమస్యను పరిష్కరిస్తుంది మరియు మాదకద్రవ్యాలు-ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తుంది.

4. "ఒక స్థిరమైన ప్రపంచం- విపత్తు నిర్వహణ; వాతావరణ మార్పు; ఇంధన మార్పులో న్యాయంగా వ్యవహరించడం; ఆహార వ్యవస్థలు కోసం G20 సహకారం" అనే అంశంపై కూడా ప్రధాన మంత్రి ప్రసంగించారు". భారతదేశం ప్రారంభించిన విపత్తు తీవ్రత తగ్గింపు వర్కింగ్ గ్రూప్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లడం సాగడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భారతదేశం ద్వారా ఏర్పాటు చేయబడిన విపత్తును తట్టుకునే మౌలిక సదుపాయాల కోసం కూటమిని ఉదాహరణగా పేర్కొంటూ విపత్తును ఎదుర్కొనే విధానం "ప్రతిస్పందనకు ప్రాధాన్యం" ఇచ్చేది కాకుండా "అభివృద్ధికి ప్రాధాన్యం" ఇచ్చేది అయి ఉండాలని అని చెప్పారు. ఆహార భద్రతను బలోపేతం చేయడానికి వాతావరణ ఎజెండాపై మరింత సమిష్టి చర్య కోసం ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. ఈ విషయంలో, పోషకాహార భద్రత మరియు పర్యావరణ స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో మిల్లెట్ల విలువను ఆయన గమనించారు. భారతదేశం అధ్యక్షత వహించిన సమయంలో అవలంబించబడిన ఆహార భద్రతపై డెక్కన్ సూత్రాలను ప్రముఖంగా పేర్కొంటూ, ఆహార భద్రతపై G20 రోడ్‌మ్యాప్‌ను సృష్టించడానికి అటువంటి విధానం ఆధారంగా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు సరసమైన ఫైనాన్స్ మరియు టెక్నాలజీని సమయబద్ధమైన పద్ధతిలో అందించి వారి వాతావరణ చర్య నిబద్ధతలను నెరవేర్చాలని ఆయన అభివృద్ధి చెందిన దేశాలకు కూడా పిలుపునిచ్చారు.

5. ప్రపంచ పరిపాలన వ్యవస్థలలో గ్లోబల్ సౌత్ యొక్క వాణి బలం ఉండాలి అని ప్రధాన మంత్రి ఆకాంక్షించారు. దీనికి సంబంధించి, న్యూఢిల్లీలో నిర్వహించబడిన శిఖరాగ్ర సదస్సు సమయంలో G20 యొక్క శాశ్వత సభ్యునిగా ఆఫ్రికన్ యూనియన్‌ను చేర్చడం ఈ దిశగా ఒక ప్రధాన అడుగు అని మరియు ఈ సమగ్ర స్ఫూర్తి G20 ని మించి ఉండాలి అని ఆయన పేర్కొన్నారు. రెండు సెషన్లలో ప్రధాన మంత్రి యొక్క పూర్తి వ్యాఖ్యలు ఇక్కడ చూడవచ్చు [సెషన్ 1; సెషన్ 2]

జోహన్నెస్‌బర్గ్

నవంబర్ 22, 2025